క్లుప్తంగా

ప్రత్యేక రైళ్ల హాల్టింగ్ కోసం వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: సుదూర ప్రాంతాల నుండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే వారికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక రైళ్లకు ఖమ్మంలో హాల్టింగ్ కల్పించాలని కోరుతూ మండలంలోని చింతగుర్తి మాజీ సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఖమ్మం రైల్వేస్టేషన్ మేనేజర్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల, వెంకట రామారావు భూక్యా వెంకన్న, ఆలశ్యం శ్రీనివాసరావు, చాగంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

144 సెక్షన్ అమలు

తిరుమలాయపాలెం: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై గిరిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఐదుగురు అంతకంటే ఎక్కువమంది బయట కనబడకూడదని వీధుల్లో తిరుగుతే కేసులు నమోదు అవుతాయని తెలిపారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బయట నుండి ఎక్కువ సంఖ్యలో పోలీసులు వచ్చారు కాబట్టి ఏ పార్టీ వారు కూడా గొడవలు పెట్టుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగే విధంగా అన్ని పార్టీల వారు సహకరించాలని కోరారు.

సాగర్ జలాలతో చెరువులు నింపాలి

ఖమ్మంఅర్బన్: భూగర్భజలాలు అడుగంటి తాగునీటికి అల్లాడుతున్న ప్రజలకు కొంతమేర అయిన దాహం సమస్య తీర్చడానికి నగరంలోని పుట్టకోట, లకారం చెరువులను సాగర్ జలాలతో నింపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు కార్పొరేటర్లు శనివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ రెండు చెరువులు సాగర్ నీటితో నింపడంతో భూగర్భజలాలు పెరిగి చుట్టు పక్కల అనేక కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్య నుండి బయటపడొచ్చని, తక్షణం నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి తక్షణం అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణం నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావామాధురి నారాయణరావు, రావూరి కరుణా సైదాబాబు నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, నెల్లూరి కోటేశ్వరరావు, ముప్పారపు ఉపేందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.


తుమ్మలతో మాట్లాడుతున్న నాయకులు

నగరంలో సినిమాలు

తిరుమల	క్రిష్ణమ్మ
వినోద	బాక్, టిల్లు2
సాయిరాం	కింగ్‌డమ్ ప్లానెట్
	ఆఫ్‌ద యాప్
ఆదిత్య	ప్రతినిధి 2
శ్రీనివాస	ఆ.. ఒక్కటీ అడక్కు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	5
వంకాయ	26		10
బెండకాయ	40	పాలకూర	2
పచ్చిమిర్చి	70		20
కాకర	56	చుక్కకూర	2
బీర	70		10
దొండ	26	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	110	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	45		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	44		30
క్యారెట్	50	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం

ఓటే.. మా తూటా..!

కొత్త ఓటర్ల మనోగతం

- అభివృద్ధికి తోడ్పడే వారికే పట్టం..



నేలకొండపల్లి ప్రజాస్వామ్యానికి ప్రాణదీపంగా నిలిచి ఐదేళ్లకొకసారి నేత భవిష్యత్‌ను తేల్చే తరుణం రానే వచ్చింది. ఈ నెల 13 న జరిగే ఎన్నికలలో యువత ఓట్లు కీలకం కానున్నాయి. సామాజిక మార్పు.. కోసం ఓటు హక్కును తప్పక వినియోగించుకుంటామని నేటి యువత పేర్కొంటున్నారు. సమాజాభివృద్ధికి తోడ్పడే వారికే ఈ ఎన్నికలలో పట్టం కడుతామని స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గంలో దాదాపు 5 వేలకు పైగా కొత్త ఓటర్లు నమోదు జరిగింది. తమతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని పాలేరు నియోజకవర్గంలో యువతీ, యువకులు నుంచి వారి అభిప్రాయాలను సేకరించింది. వారి మాటల్లోనే ఇలా.. – నేలకొండపల్లి


బైరవునిపల్లిలో ఓటు వేయటం కోసం క్యూలో నిలుచున్న ఓటర్లు (ఫైల్)

ఉపాధి కల్పించే వారికే..



యువత కు ఉపాధి కల్పించే వారికే నా ఓటు వేస్తాను. కొత్తగా ఓటు హక్కు రావటం చాలా సంతోషంగా ఉంది. దేశంలో యువత రోజు రోజుకు పెరుగుతుంది. ప్రభుత్వాలు చదువుకున్న యువత కు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భరోసా కల్పించే నాయకులకు తొలి ఓటు వేస్తాను.

– దండా సాయి కార్తీక్, నేలకొండపల్లి

తొలిసారి వినియోగించుకోబోతున్నా..



నేను రెండు నెలల క్రితం ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఈ సారి ఎన్నికలలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవటం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. దేశాభివృద్ధి కోసం ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– బీ.అన్నపూర్ణ, కోరట్లగూడెం

స్వచ్ఛందంగా ఓటు వేస్తా..



ప్రజలకు అందుబాటులో ఉండి, నిత్యం అభివృద్ధి పనులు చేసే నాయకుడిని ఎన్నుకోవాలి. అలాంటి నాయకుడును ఎన్నుకునేందుకు నాకు ఓటు వేసే అవకాశం రావటం సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది. ఎన్నికలలో స్వచ్ఛందంగా ఓటు వేస్తాను.

– సంతోష్, మంగాపురం

నిస్వార్థంగా పనిచేయాలి



తాను ఎన్నుకోబోతున్న నాయకుడు నిస్వార్థంగా పని చేయాలి. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంది. అలాంటి యువత ఎన్నికలకు దూరంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదు. నా వంతుగా నేను ఓటు వేస్తాను. ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు వేయాల్సిన అవసరం ఉంది.

– కొమ్ము అఖిల్, అనంతనగర్

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై నిర్లక్ష్యం వద్దు..


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నేలకొండపల్లి: పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలంలోని సుర్దేపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం శనివారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాలపై సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. పోలింగ్ రోజున వచ్చే అధికారులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తాగునీటి సౌకర్యం, పోలింగ్ నిర్వహణ ఇతరత్రా సౌకర్యాల పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి, ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్‌జేసీ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ


భరత్‌రెడ్డి

ఖమ్మం సహకారనగర్: టీఎస్ఆర్‌జేసీ–2024 ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చారని తెలంగాణ నారాయణ పాఠశాల డైరెక్టర్లు గన్నవరపు చంద్రశేఖర్, కొదుమూరు పవన్ తెలిపారు. ఈ సందర్భంగా భరత్ చంద్ర 150 మార్కులకు గాను 130 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో నిలిచాడన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేంద్ర వర్మ, సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

కూసుమంచి: కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బండెల వెంకయ్య, జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. శనివారం మండలంలోని తురకగూడెం గ్రామంలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లిన వారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పథకానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని, ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కొమ్ము రోషయ్య, ఉప్పమ్మ, శ్రీలత, వెంకటమ్మ, ప్రసాద్, నిర్మల, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి..

ఖమ్మంమయూరిసెంటర్: చైతన్యవంతమైన జిల్లా ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని, ఓటు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, ఎస్‌కె.మీరా, నవీన్‌రెడ్డి, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, భుక్యా ఉపేందర్ నాయక్, రాజేష్, భుక్యా సక్రు, కృష్ణ, గుమ్మడి భిక్షం, హుస్సేన్, ముత్తయ్య, నాగరాజు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న నున్నా నాగేశ్వరరావు

పరామర్శ..


పంతులునాయక్‌ను పరామర్శిస్తున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు తేజావత్ పంతులనాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మంలోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పంతులునాయక్‌ను పరామర్శించారు. బాధితులను ఆదుకుంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, వీరారెడ్డి తదితరులున్నారు.

సరుకులు, దుస్తులు పంపిణీ


బట్టలు పంపిణీ చేస్తున్న స్తంభాద్రి సేవా సమితి ప్రతినిధులు, దాతలు

ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ కాలనీలో ఉన్న 'మన ఆశ్రమం' వెల్ఫేర్ సొసైటీ వృద్ధులకు నిత్యావసర సరుకులు, చీరెలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా సమితి కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు–జయ దంపతుల కుమారుడు సాయిసౌమిత్, కీర్తనల వివాహ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొడెంపూడి నాగేశ్వరరావు సహకారంతో నగరంలోని హర్కారాబావి సెంటర్‌లో 500 మంది బాటసారులు, ఆటో కార్మికులు, రిక్షా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, మిట్టపల్లి వెంకట రాధాకృష్ణ కల్యాణి, సభ్యులు సుబ్బారావు, రాయపూడి వెంకటేశ్వరరావు, సాయికుమార్, సూరినేటి మల్లేశం, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను గెలిపించుకుందాం..

కామేపల్లి: మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కామేపల్లి జెడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ అన్నారు. శనివారం గోవింద్రాల గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. దేశంలో అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అదేవిధంగా మండలంలోని కెప్టెన్‌బంజర గ్రామంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఆరెం రవి ఆధ్వర్యాన ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఖాసీం, శ్రీనివాసరావు, హరి, లాలు, సక్రు, భద్రయ్య, రంగారావు, రవీందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మృత్యుంజయ హోమం


హోమం చేస్తున్న తంత్రులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ శాస్తా దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మృత్యుంజయ హోమం నిర్వహించారు. కేరళకు చెందిన ప్రత్యేక తాంత్రులు, పూజారులు అపమృత్యు దోషాలు తొలిగి, దీర్ఘాయుష కలిగే విధంగా ఈ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు చిల్లంచర్ల రాధాకృష్ణ, కార్యదర్శి రాయపూడి వెంకటరమణ, కోశాధికారి పసుమర్తి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

సెల్‌ఫోన్ వాడకం పిల్లలపై ప్రభావం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కనకదుర్గ, తదితరులు

ఖమ్మం సహకారనగర్: ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా సెల్‌ఫోన్ల వాడకం పిల్లలపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కలిదిండి కనకదుర్గ స్పష్టం చేశారు. నగరంలోని పార్క్ స్ట్రీట్ (గొరిల్లా పార్క్)లో శనివారం సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో పిల్లల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హార్వెస్ట్ విద్యాసంస్థల చైర్మన్ యలమంచిలి నాగమణి, ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి, సెడార్ వ్యాలీ డైరెక్టర్ చల్లపల్లి ఉదయ శ్రీ, సెడార్ వ్యాలీ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ పి.రవిమారుత్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పిల్లలు ఎదిగే క్రమంలో సామాజిక ప్రవర్తనకు కావాల్సిన శిక్షణ, కుటుంబ వ్యక్తిగత విషయాల్లో తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కొరవడటం బాధాకరమన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు మాట్లాడుతూ... వివిధ అంశాలపై కనకదుర్గ అవగాహన కలిగించటం అభినందనీయమన్నారు. అధికసంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

గెలిపిస్తే మీలో ఒకరిగా ఉంటా..

- కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి


స్థానికులతో రఘురాంరెడ్డి

ఖమ్మంవన్‌టౌన్: తనని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజల్లో ఒకరిగా ఉంటూ సేవ చేస్తానని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. శనివారం ప్రచారంలో ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ రోడ్డులో ఉన్న శ్రీదేవి గ్రానైట్స్ అధినేత నల్లమోతు వెంకట్‌బాబు నివాసానికి వెళ్లారు. అక్కడ స్థానికులతో సమావేశమై నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, స్వర్ణకుమారి, మానుకొండ రాధాకిషోర్, నాయకులు పాకాలపాటి వెంకటేశ్వర్లు, దండా పుల్లయ్య, మోతుకూరి గోపాల్‌రావు, నల్లమోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి సొసైటీ చైర్మన్, నాయకులు


హన్మంతరావును కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కనకయ్య, బలరాంనాయక్

కామేపల్లి: కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తెలిపారు. కామేపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండితాపురానికి చెందిన కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు తదితరులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కనకయ్య, బలరాంనాయక్ కండువాలు కప్పి ఆహ్వానించాక మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి రాష్ట్రంలో గెలిపించారని, లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే ఒరవడి కొనసాగేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కాగా, పార్టీలో చేరిన వారిలో గుగులోత్ సక్రు, చల్లా హరి, దొడ్డ మల్లేష్, ఉప్పుగండ్ల వీరభద్రరావు, ఐతనబోయిన విఠల్ రావు, దండగల దేవేందర్, వెంకటేశ్వర్లు, గుగులోత్ సక్రు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కల్లేపల్లి నిర్మల, ఉబ్బన పూలమ్మ, జాటోత్ నెహ్రూ, బోడా గణేష్, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా నాగేంద్రబాబు, ధరావత్ విన్నిబాబు, దొడ్డ రవి, చల్లా సులోమాన్, గుడివాడ పవన్, దుద్దుకూరి నవీన్, కొత్తగట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోండి..


ఖమ్మంక్రైం: ఫ్లాగ్‌మార్చ్‌లో పోలీస్ అధికారులు


కామేపల్లిలో..

ఖమ్మంక్రైం: ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు తెలిపారు. ఈ మేరకు నగరంలో శనివారం స్థానిక పోలీస్ కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సీఆర్పీఎఫ్ కమాండెంట్ విజయ్‌సింగ్, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాసులు సీఐలు శ్రీహరి, భానుప్రకాష్, బాలకృష్ణ, ఉదయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కామేపల్లి: మండలంలోని సమస్యాత్మక గ్రామమైన పండితాపురంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు కవాత్ నిర్వహించారు. ఓటర్లకు భరోసా కల్పిస్తూ స్వేచ్ఛగా ఓటు వేయాలని, ప్రశాంత ఎన్నికలు జరిగేందుకు గ్రామస్తులు సహకరించాలని ఎన్నికల నిర్వహణ ఇన్‌స్పెక్టర్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ కోరారు.

బీజేపీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు


కూసుమంచి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: బీజేపీ గెలుపు ను ఏ.శక్తి అడ్డుకోలేదని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మూడో సారి మోదీ ప్రధాని కావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శి లు కృష్ణారావు, పాగర్తి సుధాకర్, షర్ఫుద్దీన్, సూరిబాబు, సయ్యద్ మోహినుద్దీన్, నాయకులు తోళ్ల సురేష్, హనుమంతరావు పాల్గొన్నారు.

కూసుమంచి: బీజేపీ ఎంపీ అభ్యర్థి వినోద్‌రావు విజయం కోరుతూ కూసుమంచిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బీజేపీ, టీడీపీ, ఎమ్మార్పీఎస్, జనసేన పార్టీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి నాగప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మహేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇన్‌చార్జ్ చింతిరాల నాగభూషణం పాల్గొన్నారు.

మతతత్వ శక్తులను ఓడించాలి

ఖమ్మంమామిళ్లగూడెం: దేశ భద్రత భవిష్యత్ దృష్ట్యా భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పరిరక్షించాలంటే ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో మోదీ సారథ్యంలో మతతత్వ శక్తులను ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం ఖమ్మం ప్రతినిధులు కోరారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్లు ఎంఎఫ్ గోపినాథ్, వై.రవీందర్‌నాథ్, రవిమారుత్, స్వర్ణభాస్కర్, మనోహర్‌రాజు మాట్లాడుతూ... నేడు లౌకిక శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిందని మండిపడ్డారు. ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చిర్రారవి, దేవిరెడ్డి విజయ్, బండారురమేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ దినోత్సవ వేడుకలు


నివాళులర్పిస్తున్న నర్సులు

తిరుమలాయపాలెం: నర్సుగా అనేక సేవలందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం సందర్భంగా శనివారం తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగానే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామారావు, డెంటిస్ట్ సూరజ్‌కిరణ్, నర్సులు నైటింగేల్ చిత్రపటం వద్ద కొవ్వత్తులు వెలిగించి నివాళులర్పించారు. నైటింగేల్‌ని స్ఫూర్తితో సేవలు అందించాలని తెలిపారు.